# వాస్తవం

మంగళవారం
17.02.2026

డెయిలీ.కామ్

డిజిటల్ పత్రిక

ఉన్నది ఉన్నట్లుగా

ఎడిటర్: ఎం.కృష్ణారెడ్డి




మానసాని కృష్ణా రెడ్డి

వాస్తవం డిజిటల్ మీడియా ప్రధాన సంపాదకుడు
చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్



చదవండి..చదివించండి
నిఖార్సయిన పత్రిక
9618616110
8074124190

# కరీంనగరంలో కమల వికాసం

మేయర్‌గా కొలగాని శ్రీనివాస్

డిప్యూటీ మేయర్ వై సునీల్‌రావు

చక్రం తిప్పిన కేంద్రమంత్రి బండి సంజయ్‌కుమార్

### ఒకే ఒక్కడు.. బండి సంజయ్

బీజేపీ అభ్యర్థుల ఎంపిక నుంచి ప్రచారం వరకు కార్పొరేటర్లుగా గెలిచిన తర్వాత మేయర్, డిప్యూటీ మేయర్ ఎన్నిక వరకు అన్నీ నిర్ణయాలు తీసుకోవడంలో ఒకేఒక్కడుగా వ్యవహరించారు కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కుమార్.

**కరీంనగర్ : వాస్తవం**

కరీంనగర్ కార్పొరేషన్‌లో కమలం వికసించింది. తెలంగాణలో తొలిసారి ఒక మున్సిపల్ కార్పొరేషన్‌లో 30 డివిజన్లను గెలుచుకోవడమేకాకుండా మేయర్, డిప్యూటీ మేయర్ పదవులను కూడా బీజేపీ కైవసం చేసుకున్నది. మేయర్, డిప్యూటీ పదవులు బీజేపీ దక్కకుండా కాంగ్రెస్, బీఆర్ఎస్, ఎంఐఎం కూటమి చేసిన ప్రయత్నాలు విఫలమయ్యాయి. కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కుమార్ వ్యూహాత్మకంగా వేసిన అడుగులు ఆ పార్టీకి విజయాన్ని సాధించి పెట్టాయి. ఈ ఎన్నికల్లో రాష్ట్రవ్యాప్తంగా ఆపార్టీకి దక్కిన ఏకైక కార్పొరేషన్ ఇదే కావడంతో కరీంనగర్ బీజేపీకి కీలక కేంద్రంగా మారింది.

## కాంగ్రెస్‌లో ఉండుడా..పోవుడా?

అవమానాలు ఎంతకాలం భరించాలి

వలసవాదులకు అవకాశాలా?

ఇదే కొనసాగితే ఒక నిర్ణయం తీసుకోక తప్పదు

కాంగ్రెస్ సీనియర్ నేత జీవన్‌రెడ్డి

**జగిత్యాల, ఫిబ్రవరి 16 :**

కాంగ్రెస్ పరిణామాలు, పార్టీ వ్యవహారశైలి చూస్తుంటే అసలు పార్టీలో ఉండుడా? పోవుడా? అనిపిస్తున్నదంటూ ఆ పార్టీ సీనియర్ నేత, మాజీ మంత్రి టీ జీవన్‌రెడ్డి తీవ్ర ఆవేదన వ్యక్తంచేశారు. ఫిరాయింపు ఎమ్మెల్యేకు ప్రాధాన్యమివ్వడం, సొంత పార్టీ నాయకులు, కార్యకర్తలను మానసికంగా వేధిస్తూ రాజకీయంగా అణగదొక్కడం తనను మానసికంగా కలచివేస్తున్నదని.. అధిష్ఠానం దృష్టికి ఎన్నిసార్లు తీసుకెళ్లినా మార్పు రావడం లేదని వాపోయారు. అధిష్ఠానం వైఖరి, సీఎం వ్యవహారశైలితో విసిగిపోయిన ఆయన, సోమవారం జగిత్యాలలో మీడియా ముఖంగా తన ఆవేదన, దుః ఖాన్ని వెల్లబోసుకున్నారు. మా నసిక క్షోభను ఇంకా ఎన్నాళ్లు భరించాలో అ ర్థం కావడం లేదని, అధిష్ఠా నంలో మార్పు రాకపోతే ఏదో ఒక నిర్ణయం తీసుకోక తప్పదని స్పష్టంచేశారు.



'జగిత్యాల, రాయికల్ మున్సిపాలిటీల్లో నిజమైన కాంగ్రెస్ కార్యకర్తలకు బీ ఫామ్స్ ఇవ్వాలని, వలసవాదులకు ఇవ్వొద్దని డిమాండ్ చేస్తే, ఒరిజినల్ కాంగ్రెస్ కార్యకర్తలను ముంచేసి, వలసవా దులకు అధిష్ఠానం బీఫామ్స్ ఇచ్చింద్రంటూ ఆవేదన వ్యక్తం చేశారు. విధిలేని పరిస్థితుల్లో కార్యకర్తల కోసం వారిని గెలిపించానని తెలిపారు. ఎమ్మెల్యే ప్రతిపాదించిన వారిపై 10మంది అసలైన కాంగ్రెస్ కార్యకర్తలు స్వతంత్ర అభ్యర్థులుగా పోటీ చేసి గెలిచారని, వారి గెలుపు కోసం పాటుపడ్డానని పేర్కొన్నారు.

## కంగారెత్తించారు

నిస్సంక సూపర్ సెంచరీ..

శ్రీలంకచేతిలో ఆసీస్ ఓటమి

సూపర్ 8లో లంకేయులు




**కొలంబో:** టీ20 ప్రపంచకప్‌నకు సహ ఆతిథ్యదేశంగా వ్యవహరిస్తున్న శ్రీలంక ఈ టోర్నీలో సూపర్-8కు దూసుకెళ్లింది. సోమవారం పల్లెకెలె మైదానంలో ఏకపక్షంగా జరిగిన మ్యాచ్‌లో ఆస్ట్రేలియాపై 8 వికెట్ల తేడాతో భారీ విజయాన్ని నమోదుచేసింది. ఛేదనలో లంక ఓపెనర్ 'మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్' పతుమ్ నిస్సంక (52 బంతుల్లో 100 నాటౌట్, 10 ఫోర్లు, 5 సిక్సులు) ఈ టోర్నీలో తొలి శతకాన్ని నమోదుచేయడంతో ఆ జట్టు స్వదేశంలో అత్యధిక ఛేదనను విజయవంతంగా పూర్తిచేసింది. అతడికి తోడు కుశాల్ మెండిస్ (38 బంతుల్లో 51, 6 ఫోర్లు, 1 సిక్స్) రాణించాడు.మొదట బ్యాటింగ్ చేసిన ఆస్ట్రేలియా ట్రావిస్ హెడ్ (29 బంతుల్లో 56, 7 ఫోర్లు, 3 సిక్సులు), కెప్టెన్ మిచెల్ మార్ష్ (27 బంతుల్లో 54, 8 ఫోర్లు, 2 సిక్సులు) అర్ధ శతకాలతో 20 ఓవర్లలో 181 పరుగులు చేసింది. లంక బౌలర్లలో దుషాన్ హేమంత (3/37), దుష్మంత చమీర (2/36) కంగారూలను కట్టడిచేశారు. ఆసీస్‌కు ఈ టోర్నీలో ఇది వరుసగా రెండో ఓటమి కాగా ఆ జట్టు సూపర్-8 రేసు నుంచి అనధికారికంగా నిష్క్రమించినట్టే!

### సూపర్-8కు ఇంగ్లండ్..పోరాడి ఓడిన ఇటలీ

**కోల్‌కతా:** ఆడుతోంది తొలి ప్రపంచ కప్ అయినా..మాజీ చాంపియన్ ఇంగ్లండ్‌ను ఇటలీ బెదరగొట్టింది. 203 పరుగుల లక్ష్యాన్ని ఛేదించి ఇంగ్లండ్‌కు షాకిచ్చేలా కనిపించింది. కానీ కీలక సమయంలో వికెట్ తీసిన కర్రాన్ ఇంగ్లండ్‌కు ఊరట నిచ్చాడు. దీంతో ఇంగ్లండ్ సూపర్-8కు దూసుకెళ్లింది. సోమవారం జరిగిన గ్రూప్ 'సి' మ్యాచ్‌లో మొదట ఇంగ్లండ్ 20 ఓవర్లలో 202/7 స్కోరు చేసింది. విల్ జాక్స్ (22 బంతుల్లో 3 ఫోర్లు, 4 సిక్సలతో 53) ధనాధన్ హాఫ్ సెంచరీ సాధించాడు. బాంటన్ (30), సాల్ట్ (28) సత్తా చాటారు. కలుగమగే, స్టివార్ట్ చెరో రెండు వికెట్లు పడగొట్టారు. ఛేదనలో ఇటలీ 20 ఓవర్లలో 178 పరుగులకు ఆలౌటైంది. బెన్ మనెంటి (25 బంతుల్లో 4 ఫోర్లు, 6 సిక్సలతో 60), స్టివార్ట్ (23 బంతుల్లో 45) ఇంగ్లండ్ బౌలర్లలో గుబులు పుట్టించారు. మనెంటి ఆడుతున్నంత సేపూ ఇటలీ రేస్‌లోనే నిలిచింది. అతడిని జాక్స్ అవుట్ చేశాక, స్టివార్ట్ భారీ షాట్లతో ఇంగ్లండ్‌ను బెంబేలెత్తించాడు. కానీ స్టివార్ట్ వికెట్ తీసిన కర్రాన్ ఇంగ్లండ్‌ను గెలుపు దిశగా మళ్లించాడు.

## పెండ్లికి ముందు ఎవరినీ నమ్మొద్దు

వివాహానికి ముందే

శారీరక సంబంధం ఎలా ఏర్పర్చుకుంటారో?

మేం పాత కాలం వారమే కావొచ్చు

కానీ, పెండ్లికి ముందు అమ్మాయి, అబ్బాయి అపరిచితులే కదా?

అలాంటప్పుడు, శారీరక సంబంధం విషయంలో

జాగ్రత్తగా ఉండాలి : సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 16:** పెండ్లికి ముందు అబ్బాయి, అమ్మాయి పూర్తిగా అపరిచితులు అని, వివాహానికి ముందు శారీరక సంబంధం ఏర్పరచుకొనే విషయంలో వారిద్దరూ బాగా ఆలోచించుకోవాలని సుప్రీంకోర్టు సూచించింది. పెండ్లి చేసుకుంటానని బూటకపు వాగ్దానం చేసి లైంగిక సంబంధం ఏర్పరచుకున్న వ్యక్తికి బెయిల్ పిటిషన్‌పై విచారణ సందర్భంగా న్యాయమూర్తులు జస్టిస్ బీవీ నాగరత్న, జస్టిస్ ఉజ్జల్ భూయాన్ ధర్మాసనం ఈ సూచన చేసింది. బాధిత యువతికి 2022లో మ్యాట్రిమోనియల్ వెబ్‌సైట్‌లో పరిచయమైన నిందితుడు పెండ్లి చేసుకుంటానని చెప్పి ఆమెతో శారీరక సంబంధం ఏర్పరచుకున్నాడు. ఢిల్లీలో పలుమార్లు అతనితో ఏకాంతంగా గడిపిన యువతి ఆ తరువాత అతనితో దుబాయ్ కూడా వెళ్లింది.అయితే నిందితునికి అంతకుముందే ఒకసారి వివాహం జరిగిందని, తిరిగి 2024లో రెండో పెండ్లి చేసుకున్నాడని యువతి తరఫు న్యాయవాది కోర్టుకు తెలిపారు. వారిద్దరూ ఏకాంతంగా గడిపిన సమయాన్ని కూడా నిందితుడు వీడియో తీసి యువతిని బ్లాక్‌మెయిల్ చేశాడని ఆరోపించారు. దీనిపై జస్టిస్ నాగరత్న స్పందిస్తూ.. 'ఉభయుల మధ్య పరస్పర అంగీకారంతో శారీరక సంబంధం ఏర్పడినట్టు తెలుస్తున్నది. మేం పాతకాలం వారమై ఉండవచ్చు. కానీ పెండ్లికి ముందు అబ్బాయి, అమ్మాయి అపరిచితులే కదా. అలాంటప్పుడు వివాహానికి ముందు శారీరక సంబంధం ఏర్పరచుకొనే విషయంలో జాగ్రత్తగా ఉండాలి. పెండ్లికి ముందే ఇలా శారీరక సంబంధం ఎలా ఏర్పరచుకుంటారో మాకు అర్థం కావడం లేదు' అని వ్యాఖ్యానించారు. 'అమ్మాయి, అబ్బాయి జాగ్రత్తగా ఉండాలి.ఎవరూ ఎవరిని పెండ్లికి ముందే నమ్మకూడదు' అని పేర్కొన్నారు. ఆ యువతి దు



బాయ్ ఎందుకు వెళ్లాల్సి వచ్చిందని నిలదీశారు. చూస్తుంటే ఇది ఉభయుల మధ్య పరస్పర అంగీకారంతో లైంగిక సంబంధం కొనసాగినట్టు తెలుస్తున్నదని, అందువల్ల వారిని మధ్యవర్తిత్వం కోసం పంపుతామని తెలిపారు. ఇద్దరి మధ్య పరస్పర అంగీకారం ఉన్న ఇటువంటి కేసుల్లో విచారణ జరిపి, శిక్షలు వేయకూడదని అన్నారు. బాధితురాలికి ఏమైనా పరిహారం చెల్లించగలరేమో చూడాలని నిందితుని తరఫు న్యాయవాదికి సూచించారు. ఈ కేసును మధ్యవర్తిత్వంతో పరిష్కరించుకొనేందుకు ప్రయత్నించాలని బాధితురాలి తరఫు న్యాయవాదికి సూచించారు.

# ఫైనల్‌కు దూసుకెళ్లిన గంగాపూర్ జట్టు



## సర్పంచ్ గడ్డం శ్యామల ప్రవీణ్ చేతుల మీదుగా టీషర్ట అందజేత

మార్కుక్ : వాస్తవం

మండల కేంద్రమైన మార్కుక్‌లో జరుగుతున్న కెసిఆర్ కప్ క్రికెట్ పోటీలు ఉత్కంఠభరితంగా కొనసాగుతున్నాయి. సోమవారం చేబర్తి జట్టు తో జరిగిన సెమీ ఫైనల్ మ్యాచ్‌లో గంగాపూర్ జట్టు అద్భుత ప్రదర్శనతో ఫైనల్‌కు అర్హత సాధించింది. టాస్ గెలిచిన గంగాపూర్ జట్టు ముందుగా ఫీల్డింగ్ ఎంచుకుంది. తొలుత బ్యాటింగ్ చేసిన చేబర్తి జట్టు 9 వికెట్ల నష్టానికి 95 పరుగులు మాత్రమే సాధించింది. గంగాపూర్ బౌలర్లు కట్టుదిట్టంగా బౌలింగ్ చేయడంతో చేబర్తి బ్యాట్స్‌మెన్లు పెద్ద స్కోరు నమోదు చేయలేకపోయారు. 96 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన గంగాపూర్ జట్టు దూకుడుగా ఆడింది. కేవలం ఒక వికెట్ కోల్పోయి 8.5 ఓవర్లలోనే లక్ష్యాన్ని చేధించి విజయం సాధించింది. జట్టు విజయంలో కీలక పాత్ర పోషించిన సంజయ్ సింగ్‌కు 'మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్' అవార్డు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా గంగాపూర్ సర్పంచ్ గడ్డం శ్యామల ప్రవీణ్ ఆధ్వర్యంలో జట్టు క్రీడాకారులకు ప్రత్యేకంగా టీషర్టు అందజేశారు. యువత క్రీడల్లో రాణించాలని, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని ఆమె ఆకాంక్షించారు. గంగాపూర్‌యూసుఫ్ ఖాన్ పల్లి ప్రజలు, క్రీడాభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై జట్టును ప్రోత్సహించారు. ఫైనల్ మ్యాచ్‌పై నేడు జరగనుంది. ఈ కార్యక్రమంలో మర్కుక్ సర్పంచి రాణి మల్లేశం, గంగాపూర్ యూసుఫ్ ఖాన్ పల్లి మాజీ సర్పంచ్ గడ్డం ప్రసాద్, మాజీ ఉపసర్పంచ్ జగదీష్ సింగ్, నాయకులు రాంసింగ్, పాండు, భాస్కర్, క్రీడాకారులు తదితరులు ఉన్నారు.

# మల్లన్న కళ్యాణంలో ప్రజాప్రతినిధులు

మార్కుక్ : వాస్తవం



మండల పరిధిలోని నరసన్నపేట చేబర్తి గ్రామాల మధ్య వెలసిన మల్లన్న స్వామి వార్షికోత్సవాలు భక్తిశ్రద్ధల మధ్య కొనసాగుతున్నాయి. సోమవారం నిర్వహించిన మల్లన్న స్వామి కళ్యాణోత్సవానికి మండల మాజీ ప్రజాప్రతినిధులు హాజరై స్వామివారిని దర్శించుకున్నారు. జడ్పిటిసి రామచంద్రం, ఎంపీపీ పాండుగౌడ్, వైస్ ఎంపీపీ మంద బాల్ రెడ్డి, యువ నాయకుడు కరుణాకర్‌లు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా యాదవ్ సంఘం ఆధ్వర్యంలో ప్రజాప్రతినిధులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ తెలంగాణలో గ్రామదేవతగా పూజలందుకునే మల్లన్న స్వామి కళ్యాణాన్ని దర్శించుకుంటే శాంతి, సౌఖ్యాలు కలుగుతాయన్న విశ్వాసంతో కళ్యాణంలో పాల్గొనడం జరిగిందన్నారు. అనంతరం నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు పాల్గొని భక్తులతో కలసి ప్రసాదాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ రాంరెడ్డి, నాయకులు నర్సింలు, మల్లేశం, బాలయ్య, వెంకటేష్, పర్వతాలు, యాదవ కులస్తులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## గంగారం గ్రామంలో
# పశువైద్య చికిత్స శిబిరం



వాస్తవం : కాటారం

కాటారం మండలం గంగారం గ్రామంలో పశు సంవర్ధక, పశుగణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఆవులు, గేదెలలో గర్భకోశ సంబంధిత వ్యాధుల చికిత్స శిబిరం నిర్వహించారు. ఎదకు రాకపోవడం, గర్భస్థ సమస్యలు, కట్టకపోవడం, కట్టిన నిలవకపోవడం వంటి సమస్యలకు వైద్యులు ప్రత్యేక చికిత్స అందించారు. అలాగే దూడలకు నట్టల మందులు పంపిణీ చేశారు. గర్భస్థ సమస్యలు ఉన్న పశువులను రైతులు శిబిరానికి తీసుకువచ్చి చికిత్స చేయించుకున్నారు. స్థానిక సర్పంచ్ రామ్‌రెడ్డి రైతులకు సమాచారం అందించి పశువులను శిబిరానికి తరలించేలా సహకరించారు. ఈ కార్యక్రమాన్ని పశు వైద్యాధికారి డా. జి. రమేష్, డా. పి. ధీరజ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. పశువైద్య సిబ్బంది గోపాలమిత్ర సూపర్వైజర్ ప్రకాశ్‌రెడ్డి, గోపాలమిత్ర శ్రీనివాస్, పశుమిత్ర నజీమా, పశువైద్య సహాయకుడు రాజశేఖర్‌పాల్గొన్నారు.

## చెన్నూరు చైర్ పర్సన్‌గా పెద్దింటి పద్మ

వాస్తవం : చెన్నూర్ ఆర్సి



మున్సిపాలిటీ పీఠాన్ని కాంగ్రెస్ దక్కితుకుంది సోమవారం జరిగిన ఎన్నికల్లో మున్సిపల్ చైర్మన్‌గా రెండో వార్డ్ కౌన్సిలర్ పెద్దింటి పెద్దమ్మ, వైయస్ చైర్మన్‌గా ఆరోవాడు కౌన్సిలర్ నాయకపు వినయ్, ప్రమాణ స్వీకారం చేశారు మొత్తం 18 వార్డులకు గాను 11వార్డులలో విజయం సాధించిన కాంగ్రెస్ స్పష్టమైన మెజార్టీతో కైవశం పీఠాన్ని. చేసుకుంది ఎన్నికల అధికారిఆధ్వర్యంలో నూతన కౌన్సిలర్లు అందరూ పదవి బాధ్యతను సేకరించారు ఈ పదవులు ఇచ్చిన ప్రజలకు నాయకులకు ప్రజాప్రతినిధులకు పోలీసు యంత్రాంగానికి ధన్య వాదములు తెలిపారు.

# వైభవంగా మల్లన్న భ్రమరాంబ కేతమ్మల కళ్యాణం

### పట్టు వస్త్రాలు సమర్పించిన నీరుగంటి రాములమ్మ బాలయ్య దంపతులు
### అగ్నిగుండాలు, ఒగ్గుకథలతో భక్తి పరవశం

మార్కుక్ : వాస్తవం



మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని మండల పరిధిలోని నరసన్నపేట చేబర్తి గ్రామాల మధ్య వెలసిన మల్లన్న దేవాలయంలో వార్షికోత్సవాలు వైభవంగా జరిగాయి. నరసన్నపేట గ్రామ యాదవ సంఘంఆధ్వర్యంలో సోమవారం మల్లికార్జున స్వామి భ్రమరాంబ, కేతమ్మల దివ్య వివాహ వేడుకను అత్యంత శోభాయమానంగా నిర్వహించారు. దేవాలయ ప్రాంగణం భక్తులతో కిక్కిరిసపోయింది. తెలంగాణలో గ్రామదేవతగా విశేష భక్తిని పొందిన మల్లన్న స్వామి (మల్లికార్జున స్వామి) పరమ శివుడి అవతారంగా భావిస్తారు. యాదవ సమాజానికి ఆరాధ్యదైవంగా నిలిచిన మల్లన్నకు జాతరలు, కల్యాణోత్సవాలు ప్రత్యేకంగా నిర్వహించడం ఆనవాయితీ. స్వామివారి కల్యాణాన్ని దర్శించుకుంటే కుటుంబ సౌఖ్యం, పంటల సమృద్ధి కలుగుతాయని భక్తులవిశ్వాసం. వివాహ వేడుకలో నీరుగంటి రాములమ్మ బాలయ్య దంపతులు మల్లన్న దంపతులకు పట్టు వస్త్రాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం సంప్రదాయబద్ధంగా అగ్నిగుండాలు తొక్కే కార్యక్రమం భక్తి వాతావరణంలో నిర్వహించారు. ఒగ్గుకథ పూజారి మామిండ్ల యాదగిరి ఆధ్వర్యంలో మల్లన్న చరిత్రను వివరిస్తూ నిర్వహించిన ఒగ్గుకథ భక్తులను ఆకట్టుకుంది. ఉత్సవాలకు హాజరైన భక్తులకు భూకల శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. వేలాది మంది భక్తులు ప్రసాదాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి మంగమ్మ రామచంద్ర, గ్రామ సర్పంచ్ బాల్ నర్సయ్య, ఉపసర్పంచ్ రాంరెడ్డి, మాజీ సర్పంచ్ మాధవి రాజిరెడ్డి, వార్డు సభ్యులు మహిపాల్ రెడ్డి, లలిత సాయిలు, యాదవ సంఘం నాయకులు నర్సింలు, మల్లేశం, వెంకటేష్, పర్వతాలు, కనకయ్య, బాలయ్య, రాజు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. గ్రామ పాలకవర్గం గ్రామస్తుల సహకారంతో ఉత్సవాలు విజయవంతంగా ముగిశాయి నిర్వాహకులు తెలిపారు.

# ఫైనల్‌కు గంగాపూర్ ఎర్రవల్లి జట్లు

### మర్కుక్‌పై ఎర్రవల్లి ఘన విజయం

**మర్కుక్ : వాస్తవం**

మండల కేంద్రం మర్కుక్‌లో ఉత్సాహభరితంగా కొనసాగుతున్న కెసిఆర్ కప్ క్రికెట్ టోర్నమెంట్ పోటీల్లో ఎర్రవల్లి జట్టు ఫైనల్‌కు దూసుకెళ్లింది. సోమవారం జరిగిన రెండో సెమీఫైనల్ మ్యాచ్‌లో మర్కుక్ జట్టుపై ఎర్రవల్లి జట్టు సమిష్టి ప్రదర్శనతో విజయం సాధించింది. ఇప్పటికే గంగాపూర్ జట్టు ఫైనల్‌కు చేరుకోగా, తాజా విజయంతో ఎర్రవల్లి జట్టు కూడా తుది పోరుకు అర్హత సాధించింది. మ్యాచ్ ఆరంభం నుంచే ఎర్రవల్లి ఆటగాళ్లు కట్టుదిట్టమైన బౌలింగ్, ఆకర్షణీయమైన బ్యాటింగ్‌తో ఆధిపత్యం ప్రదర్శించారు. కీలక సమయంలో వికెట్లు తీసి మర్కుక్ జట్టును ఒత్తిడికి గురిచేశారు. ప్రతిభ కనబరిచిన ఆటగాడికి మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కర్ణాకర్ రెడ్డి చేతుల మీదుగా 'మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్' అవార్డు అందజేశారు. ఈ కార్యక్రమంలో మర్కుక్ సర్పంచ్ రాణి మల్లేశం, ఎర్రవల్లి సర్పంచ్ కవితా రామ్మోహన్ రెడ్డి, సహకార సంఘం వైస్ చైర్మన్ బాల్ రాజు, మాజీ సర్పంచ్ భాస్కర్, నాయకులు సంతోష్ రెడ్డి, బాపురెడ్డి, ప్రవీణ్ చారి క్రీడాకారులు ఉన్నారు. నేడు ఫైనల్ పోరు గంగాపూర్ ఎర్రవల్లి జట్ల మధ్య జరగనుంది.



### చెన్నూరు మున్సిపాలిటీ ఎన్నికలలో కాంగ్రెస్ 12వ వార్డు అభ్యర్థిగాపోటీ చేసి అధిక మెజార్టీతో గెలుపొందిన ఖలీల్ బ్రదర్స్



**వాస్తవం : చెన్నూర్ ఆర్సి**

ఖలీల్,బ్రదర్స్ గెలుపు 12వ వార్డు ప్రజలకు చాలా సంతోషకరంగా మారింది అదేవిధంగా ఖలీల్ బ్రదర్స్ మాట్లాడుతూ నన్ను దీవించి గెలిపించినందుకు ధన్యవాదాలు తెలుపుతూ.నేను వాగ్దానం చేసిన నాలిలు రోడ్డు ఉ.బోర్లు మైసమ్మ తల్లి గుడి.కట్టి ఇస్తానని.హామీ ఇచ్చాను కచ్చితంగా నెరవేస్తానని మాట ఇస్తున్నాను అని 12వ వార్డు ప్రజలకు ఏ ఇబ్బంది కలిగిన నాకు తెలియజేవలిసిందిగా.విన్నవించుకుంటున్నాను.అదేవిధంగా ప్రజలు కూడా అధిక మెజార్టీతో నన్ను,గెలిచినందుకు 12వ వార్డు అందరికి. పేరుపేరునా.శుభాకాంక్షలు తెలుపుతూ చాలా సంతోషిస్తున్నాను 12వ వార్డు అందరికీ.మీకు అండగా ఉంటానని మాట ఇస్తున్నాను.

# ముగిసిన వేములవాడ మున్సిపల్ ఎన్నికలు

### వేములవాడ మున్సిపల్ చైర్మన్ గా పుల్కం రాజు
### వైస్ చైర్మన్ నరాల శేఖర్

**వాస్తవం : వేములవాడ**

వేములవాడ మున్సిపల్ ఎన్నికల ప్రక్రియ సోమవారం ముగిశాయి.వేములవాడ పురపాలక సంఘం చైర్మన్ రిజర్వేషన్ బీసీ జనరల్ కావడంతో పదేళ్ల తర్వాత పురుషులకు అవకాశం దక్కింది.మేజర్ గ్రామపంచాయతీగా ఉన్న వేములవాడ 2011లో నగర పంచాయతీగా మార్చుతూ అప్పటి ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. తెలంగాణ ఉద్యమం ఉవ్వెత్తున జరుగుతున్న సమయంలో 2014లో జరిగింది .వేములవాడ మున్సిపల్ చైర్మన్ ఎన్నిక సోమవారం జరిగింది.. గతంలో బీసీ మహిళగా ఉన్న చైర్మన్ రిజర్వేషన్ ఈసారి బిసి జనరల్‌కేటాయించారు.మున్సిపల్ ఎన్నికల్లో మొత్తం 28 వార్డుల్లో కాంగ్రెస్ 13,బీజేపీ 8,బిఆర్ఎస్ 5,స్వతంత్రులు ఇద్దరు స్థానాన్ని దక్కించుకున్నారు. సంఖ్యా బలం దృష్ట్యా చైర్మన్ ఎన్నికకు ఏ పార్టీ కూడా అవకాశం దక్కలేదు దీంతో



కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు క్యాంపుకు తరలి వెళ్లారు. స్వతంత్రులుగా ఉన్న ఇద్దరు అభ్యర్థులు వీరితోపాటు బిఆర్ఎస్ నుండి గెలిచిన నరాల శేఖర్ కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. దీంతో కాంగ్రెస్ అభ్యర్థుల సంఖ్య 16 కు చేరింది. ఈసారి బిసి జనరల్ రిజర్వేషన్ కేటాయించడంతో మొదటగా 28 మంది కౌన్సిలర్ల చేత ప్రమాణస్వీకారం నిర్వహించారు. తదానంతరం మున్సిపల్ చైర్మన్ గా పుల్కం రాజు, వైస్ చైర్మన్ పదవి నరాల శేఖర్ కు దక్కింది.

### గతంలో ఏకైక కౌన్సిలర్ నేడు
# మున్సిపల్ పీఠం కైవశం
### అభివృద్ధి పనులకు పట్టం కట్టారు
### ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



**వాస్తవం : వేములవాడ (ఆర్ సి ఇంఛార్జి)**

వేములవాడ మున్సిపల్ ఎన్నికలో చైర్మన్ గా పుల్కం రాజు, వైస్ చైర్మన్ గా నరాల శేఖర్ ఎంపిక చేశారు. మున్సిపల్ కార్యాలయంలో సోమవారం ప్రమాణస్వీకారం చేశారు అనంతరం భీమేశ్వర స్వామివారిని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ...వేములవాడ పట్టణంలో గతంలో 1 ఉన్న కౌన్సిలర్‌ను నేడు మున్సిపల్ పీఠం కైవశం చేసుకున్నాము.. మొన్నటి ఎన్నికలో గత ప్రభుత్వం చేయని పనులు మేము రెండు సంవత్సరాలలో పూర్తి చేసిన పనుల గురించి చెప్తూ ఓటు అడిగాం. పట్టణ ప్రజలు మేము చేస్తున్న అభివృద్ధి పనులను చూసి మాకు పట్టం కట్టారు.మేము గత రెండు సంవత్సరాలలో చేస్తున్న పనులకు ఇది పాస్ మార్కులు ఇచ్చినట్లు అయ్యింది.మాపైన బాధ్యత ఇంకా పెరిగింది..ప్రజలు మాపైన పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయయం. ఎన్నికల సమయంలో మా అభ్యర్థులు ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తాం.పట్టణ ప్రజలు విజ్ఞులు, పట్టణ అభివృద్ధి కోరుకున్నారు.వేములవాడ మున్సిపల్ పై కాంగ్రెస్ జెండా ఎగురవేయడం సంతోషం. ప్రజలకు అండగా నిలబడతాం.

# పారిశుధ్య పనులు పక్కాగా పూర్తి చేయించాలి

### జిల్లా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్
### వేములవాడ శివార్చన స్టేజీ,ఇతర ప్రాంతాల్లో పరిశీలన

**వాస్తవం : వేములవాడ**

మహా శివరాత్రి జాతర సందర్భంగా వేములవాడ పట్టణంతోపాటు జాతర ప్రాంతాల్లో పారిశుధ్య పనులు పక్కాగా పూర్తి చేయించాలని రాజన్న సిరిసిల్ల జిల్లా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. వేములవాడలోని శివార్చన స్టేజీ, ఇతర పరిసర ప్రాంతాల్లో ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ సోమవారం పరిశీలించారు. ఆయా ప్రాంతాల్లో చెత్తాచెదారం నిలువ ఉండకుండా.. ఎప్పటికప్పుడు తరలించాలని సూచించారు. చెత్త తరలించే ట్రాక్టర్, సిబ్బంది ఎప్పుడూ అందుబాటులో ఉండి సేవలు అందించాలని ఆదేశించారు. మిషన్ భగీరథ అధికారులు, సిబ్బంది అందుబాటులో ఉండాలని,నీటిని సరఫరా చేయాలని సూచించారు. కమాండ్ కంట్రోల్ రూంలో పరిశీలనశ్రీ భీమేశ్వర సదన్ లో ఏర్పాటు చేసిన కమాండ్ కంట్రోల్ రూంను ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ పరిశీలించారు.శ్రీ భీమేశ్వర స్వామి,బద్ది పోచమ్మ,ప్రసాదం కౌంటర్లు ఇతర ప్రదేశాల్లో భక్తుల రద్దీని పరిశీలించి.అధికారులకు పలు సూచనలు చేశారు.ఈ పరిశీలనలో డీఆర్డీఓ గీత, మిషన్ భగీరథ ఈఈ అన్వర్, తహసీల్దార్ జయంత్ కుమార్, ఎల్డీఎం మల్లికార్జున రావు తదితరులు పాల్గొన్నారు.







# భక్తుల రక్షణకు వైద్య శాఖ ప్రత్యేక చర్యలు



మంచిర్యాల : వాస్తవం

జైపూర్ మండలంలోని వేలాల జాతరలో 24 గంటలు వైద్య సేవలు అందిస్తున్న శిబిరాన్ని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఎస్. అనిత సందర్శించారు. శిబిరంలో అందుబాటులో ఉన్న వైద్య సదుపాయాలను పరిశీలించి, వైద్య సిబ్బందికి తగు సూచనలు,ఆదేశాలు జారీ చేశారు.జాతర సందర్భంగా అత్యవసర పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని అన్ని రకాల అత్యవసర మందులను సమృద్ధిగా నిల్వ ఉంచుకోవాలని ఆదేశించారు. ముఖ్యంగా వృద్ధులు, చిన్నపిల్లలు, గర్భిణీలు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.జాతరలో తినుబండారాలను మూతలు కప్పి ఉంచాలని, దుమ్ము ధూళి వాలిన ఆహార పదార్థాలను తీసుకోరాదని భక్తులకు అవగాహన కల్పించారు. కేవలం శుభ్రమైన మంచినీరు తాగాలని, వేడి ఆహార పదార్థాలు మాత్రమే తీసుకోవాలని సూచించారు. దుమ్ము ధూళి ప్రభావం తగ్గించేందుకు ముఖానికి మాస్క్ లేదా గుడ్డ కట్టుకోవాలని చెప్పారు.వాతావరణ మార్పుల కారణంగా సర్ది, దగ్గు, జ్వరం వంటి వ్యాధులు వచ్చే అవకాశమున్నందున ముందస్తు జాగ్రత్తలు అవసరమని పేర్కొన్నారు. వైద్య శిబిరంలో సీపీఆర్‌పై సిబ్బంది అవగాహన పెంపొందించుకొని అత్యవసర పరిస్థితుల్లో తక్షణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అత్యవసర సేవల కోసం 108 అంబులెన్స్‌ను సిద్ధంగా ఉంచినట్లు తెలిపారు.జాతర అనంతరం పరిసర గ్రామాల్లో కూడా జ్వరాలు ప్రబలే అవకాశమున్నందున గ్రామపంచాయతీ సహకారంతో వ్యాధి నియంత్రణ చర్యలు చేపట్టాలని సూచించారు. అత్యవసర కేసులను వెంటనే ఆసుపత్రికి తరలించాలని ఆదేశించారు.ఈ వైద్య శిబిరంలో అన్ని రకాల మందులతో పాటు వైద్యులు, వైద్య సిబ్బంది అందుబాటులో ఉన్నారు. భక్తులందరూ వైద్య శిబిరంలో అందిస్తున్న సేవలను వినియోగించుకోవాలని డాక్టర్ అనిత కోరారు.ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ శ్రావ్య, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ బృందం, డీపీఓ ప్రశాంతి, డీపిహెచ్ఎన్ ఆర్‌ఎస్ పద్మ, మార్తా, సుమన్, వసుమతి, జ్యోతి, పర్యవేక్షకులు, ఆర్బిఎస్‌కే వైద్యులు, ఆశా కార్యకర్తలు,సుమ రజిత రాజమణి జోతి 108 సిబ్బంది పాల్గొన్నారు.

# సల్లంగా చూడు ఎములాడ రాజన్న



**పోతున్నాం తండ్రీ... మళ్లీ వచ్చే జాతరకు వస్తాం**

వాస్తవం : వేములవాడ

దక్షిణ కాశీగా పేరుగాంచిన సుప్రసిద్ధ వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి జాతర మహోత్సవానికి తరలివచ్చి శ్రీ భీమేశ్వర స్వామి ఆలయంలో సుదూర ప్రాంతాల కుటుంబ సమేతంగా తరలివచ్చి ప్రత్యేక పూజ కార్యక్రమాలు, జాగరణ మొక్కులు, స్వామి పీత్రిపాత్రమైన మొక్కులు సమర్పించి సల్లంగా చూడు... ఎములాడ రాజన్న మళ్లీ వచ్చే జాతరకు వస్తామని సోమవారం చేతులెత్తి మొక్కి తిరుగు ప్రయాణం చేశారు.వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో ప్రతి సంవత్సరం నిర్వహించే మహాశివరాత్రి జాతర మహోత్సవానికి ఇతర ప్రాంతాల నుండి తరలివచ్చి మొక్కులు సమర్పించడం జరుగుతుంది. మొక్కులు సమర్పించి కుటుంబ సమేతంగా వెళుతున్న భక్తులు సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో పాడిపంటలు పండించి సుఖసంతో జీవించేలా ఆశీస్సులు అందించాలని మొక్కుతు తిరుగు ప్రయా ణానికి వెళ్లారు.

# వేసవికాలంలో నీటి సమస్య తలెత్తకుండా ప్రణాళికలు



వాస్తవం : నిజామాబాదు -ముప్కాల్

రానున్న వేసవి కాలంలో నీటి ఎద్దడి తలేత్తకుండా చేపట్టావలిసిన చర్యల గురించి గ్రామంలో తగు చర్యలు చేపట్టారు. ముప్కాల్ మండలం రెంజర్ల గ్రామంలో సోమవారం రోజు ఉదయం స్థానిక సర్పంచ్ లావణ్య-భూమేశ్వర్ మండల అధికారులతో కలిసి నీటి సరఫరా కోరకు క్షేత్ర స్థాయిలో పరిశీలించారు.అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ గ్రామంలో వేసవికాలంలో నీటి కొరత లేకుండా చూసేందుకు నీటి పారుదల శాఖ అధికారుల తో పాటు మండల పంచాయతీ రాజ్ అధికారుల ఆలోచనతో ముందుకు వెళ్తు ప్రణాళికలు సిద్ధం చేశామన్నారు. గ్రామంలో మంచి నీటి ట్యాంక్, కాలనీల్లో పైపుల ద్వారా నీటి సరఫరాలో నెలకొన్న సమస్యలను పంచాయతీ సెక్రటరీకి అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీవో గౌస్ మొయినుద్దీన్, ఆర్ డబ్ల్యూ ఎస్ ఏఈ బస్వారాజ్,ఉప సర్పంచ్ ఆకుల రాజేందర్, పంచాయతీ కార్యదర్శి నరేష్,వార్డ్ సభ్యులు పాల్గొన్నారు.

## లింగారెడ్డిపేటలో ఘనంగా శ్రీ రాజరాజేశ్వర స్వామి జాతర ఉత్సవాలు



సర్పంచ్ శివగాని పెంట గౌడ్

వాస్తవం : మనోహరాబాద్

మండలంలోని లింగారెడ్డి పేట గ్రామంలో శ్రీ రాజరాజేశ్వరస్వామి జాతర ఉత్సవాలు ఘనంగా జరిగాయి.సోమవారం సర్పంచ్ శివగాని పెంట గౌడ్ ఆధ్వర్యంలో వేద పండితులచే స్వామి వారికి ప్రత్యేక పూజలు,అభిషేకాలు నిర్వహించారు.అనంతరం భక్తుల కోసం దాతల సహకారంతో అన్నదాన కార్యక్రమం ఏర్పాటుచేశారు.పరిసర ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై స్వామి వారిని దర్శించుకుని,ముక్కులు చెల్లించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.ఈ కార్యక్రమంలో పార్టీలకు అతీతంగా ప్రజాప్రతినిధులు,గ్రామస్తులు,భక్తులు,తదితరులు పాల్గొన్నారు.

**ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున**

# విజయోత్సవ ర్యాలీలు అనుమతి లేదు

**సిరిసిల్ల,వేములవాడ మున్సిపాలిటీలలో 144 సెక్షన్ అమలు**

**వాస్తవం : రాజన్న సిరిసిల్ల (ప్రతినిధి)**



ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున విజయోత్సవ ర్యాలీలకు అనుమతులు లేవని,రాజన్న సిరిసిల్ల జిల్లాలోని సిరిసిల్ల, వేములవాడ మున్సిపల్ పరిధిలో 144 సెక్షన్ అమల్లో ఉందని, గుంపులుగా ఉండవద్దని, డిజె సౌండ్ లు నిషేధమని రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ మ హేష్ బి గితే సూచించారు.మున్సిపల్ చైర్ పర్సన్ లు ఎంపిక నేపథ్యంలో సిరిసిల్ల,వేములవాడ మున్సిపాలిటీ లలో 144) సెక్షన్ అమలులో ఉన్నందున ఐదుగురు కంటే భారీగా గుంపులు,గుంపులుగా గుమి కూడటం, విజయోత్సవ ర్యాలీలు తీయడం,సభలు,బైక్ ర్యాలీలు నిర్వహించడం, డీజే కార్యక్రమాలు ఏర్పాటు చేయడం, టపాకాయలు కాల్చడం, ఫంక్షన్ హాల్స్‌లో సమావేశా లు ఏర్పాటు చేయడం పూర్తిగా నిషేధంలో ఉన్నదని, ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున ఆంక్షలను ప్రతి ఒక్కరు తప్పనిసరిగా పాటించాలని,ఎన్నికల నియమాలను అతిక్రమిస్తే చట్టపరమైన తీసుకుంటామని తెలి పారు.మున్సిపల్ చైర్ పర్సన్,వైస్ చైర్ పర్సన్,కౌన్సిలర్లు విజయోత్సవ ర్యాలీ నిర్వహించవద్దని,ఎన్నికల కోడ్ ఆఫ్ కాంటాక్ట్ పాటించాలని సూచించారు.

## ఉపసర్పంచ్ శ్రీకాంత్‌కు పరామర్శ



మార్కుక్ : వాస్తవం

మండల పరిధిలోని చేబర్తి గ్రామ ఉపసర్పంచ్ బొగ్గుట శ్రీకాంత్ తండ్రి బొగ్గుట బాలమల్లు (80) వృద్ధాప్యం తో పాటు అనారోగ్య సమస్యలతో కొంతకాలంగా చికిత్స పొందుతున్న బాలమల్లు మూడు రోజుల క్రితం మృతి చెందారు.సోమవారం ఈ విషయం తెలుసుకున్న మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మర్కుక్ కర్ణాకర్ రెడ్డి,మృతుని కుమారులు భాస్కర్,శీను, శ్రీకాంత్‌లను పరామర్శించారు. కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి,మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. ఈపరామర్శలో మర్కుక్ సర్పంచ్ రాణి మల్లేశం, మాజీ సర్పంచ్ భాస్కర్, చేబర్తి గ్రామ బీఆర్ఎస్ అధ్యక్షులు గ్యార మల్లేశం,నాయకులు జగదీష్ గౌడ్,పాతూర్ నర్సింలు,మల్లేశం,హరిబాబు,చంద్రమౌళి,కుమార్ తదితరులు ఉన్నారు.

**ఉదారత చాటుకున్న**

## చామన్ పెల్లి సర్పంచ్ లక్ష్మీ సుదర్శన్



వాస్తవం : లక్ష్మణ చందా

రానున్న వేసవి ని దృష్టిలో ఉంచుకొని నాలుగు గ్రామాల ప్రజలకు ప్రధాన కూడలి అయినటువంటి మునిపల్లి రోడ్ దగ్గర తన స్వంత నిధులు 60000 లతో హ్యాండ్ బోర్ వేయించి ఉదారత చాటుకున్న వ్యక్తి సర్పంచ్ లక్ష్మీ సుదర్శన్ ఈరోజు ఉప సర్పంచ్ గంగారెడ్డి వార్డ్ సభ్యులు గ్రామస్తులతో కలిసి హ్యాండ్ పంపు ప్రారంభించారుఈ సందర్భంగా నూతనంగా గెలిచి ఎన్నో అభివృద్ధి పనులు చేస్తు గ్రామ ప్రజల అభినందనలు పొందుతున్న వ్యక్తి సర్పంచ్ లక్ష్మీ సుదర్శన్‌ని గ్రామస్తులు అభినందించారు.

# అనుకున్నట్లు అట్లే జరిగింది

### సిరిసిల్ల మున్సిపల్ బిఆర్ఎస్ పార్టీ
### వేములవాడ కాంగ్రెస్ పార్టీ

**వాస్తవం : రాజన్న సిరిసిల్ల (ప్రతినిధి)**

రాజన్న సిరిసిల్ల జిల్లాలోని సిరిసిల్ల,వేములవాడ మున్సిపల్ ఎన్నికల్లో ఆశించినట్లు ఫలితాలు లభించినట్లు రాజకీయ పక్ష నాయకులు అంటున్నారు.సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని 39 వార్డు కౌన్సిలర్ లు 27 కౌన్సిలర్ లు బిఆర్ ఎస్ పార్టీ అభ్యర్థుల గెలిచారు.వేములవాడ మున్సిపల్ పరిధిలోని 28 వార్డు కౌన్సిలర్ లు 13 కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు గెలుపొందగా మరో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి నరాల శేఖర్,మరో ఇద్దరు స్వతంత్రులు ప్రభుత్వ విప్, వేములవాడ ఆదిస్ శ్రీనివాస్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. ఆది శ్రీనివాస్ తో 17 మెజారిటీ సాధించారు.సిరిసిల్ల మున్సిపల్ చైర్ పర్సన్, వైస్ చైర్ పర్సన్ ఎన్నికల కు బిఆర్ ఎస్ పార్టీకి మెజారిటీ సాధించడంతో సోమవారం అధికారులు ఎన్నికలు నిర్వహించగా చైర్ పర్సన్ గా రెండవసారి జిందం కళ- చక్రపాణి ఎన్నికయ్యారు. వైస్ చైర్ పర్సన్ గా గార్ల సందీప్ ఎన్నికయ్యారు.వేములవాడ మున్సిపల్ ఎన్నికలు అధికారులు నిర్వహించగా చైర్ పర్సన్ గా పుల్కం రాజు, వైస్ చైర్ పర్సన్ నరాల శేఖర్ ఎన్నిక కాగా ప్రమాణ స్వీకారం చేశారు. సిరిసిల్ల అడ్డ బిఆర్ ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్యే కల్వకుంట్ల తారక రామారావు, వేములవాడ నివాసి కాంగ్రెస్ పార్టీ నేత, ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ లు ఆశించినట్లు అనుకున్నట్లు అట్టే ఫలితాలు రావడంతో మున్సిపల్ పీఠాలను కైవసం చేసుకున్నారు. సిరిసిల్లలో రెండు పర్యాయలు బిఆర్ఎస్ పార్టీ మున్సిపల్ పీఠం కైవసం చేసుకుని మూడోసారి పీఠం కైవసం చేసుకుంది. వేములవాడ మున్సిపల్ రెండు పర్యాయులు బిఆర్ఎస్ పార్టీ కైవసం చేసుకుననా..మూడవసారి కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ పీఠం కైవసం చేసుకోవడంతో తారుమారు అయింది.





## విధులను బహిష్కరించిన న్యాయవాదులు




**వాస్తవం : సిరిసిల్ల**

రాజన్న సిరిసిల్ల జిల్లాలోని సిరిసిల్ల కోర్టు సముదాయంలో సోమవారం న్యాయవాదులు విధులను బహిష్కరించారు.తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా న్యాయవాదులపై జరుగుతున్న దాడులను తీవ్రంగా ఖండిస్తూ రాజన్న సిరిసిల్ల జిల్లా న్యాయవాదుల సంఘం ముక్తకంఠంతో ఖండించడంచారు.2023 నవంబర్లో జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో పేర్కొన్న విధంగా న్యాయవాదుల రక్షణ చట్టాన్ని తీసుకువస్తామని చెప్పి న్యాయవాదుల ఓట్లతో అధికారంలోకి వచ్చిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం న్యాయవాదుల రక్షణ చట్టాన్ని కఠిన తరంగా తీసుకువచ్చి న్యాయవాదులపై న్యాయవ్యవస్థ పై జరుగుతున్న దాడులను ఎట్టి పరిస్థితుల్లో జరగకుండా నిరోధించే విధంగా కఠిన తరంగాన్యాయవాదుల రక్షణ చట్టాన్ని వచ్చే బడ్జెట్ సమావేశాల్లో అసెంబ్లీలో మరియు మండలిలో ప్రవేశపెట్టి అట్టి చట్టాన్ని చట్టరూపం దాల్చే విధంగా తీసుకువచ్చి ఏప్రిల్ 2026 రోజునుండి న్యాయవాదుల రక్షణ చట్టాన్ని తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేయుటకు రేవంత్ రెడ్డి సర్కారు కృత నిశ్చయంతో ముందుకు రావాలని రాజన్న సిరిసిల్ల జిల్లా న్యాయవాదుల సంఘం అధ్యక్షులు జూపల్లి శ్రీనివాసరావు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సీనియర్,జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.

# హిజ్రాల దౌర్జన్యాలకు అంతులేదా

### వారి బారి నుండి రక్షించాలంటున్న వధూవరుల తల్లిదండ్రులు
### పోలీసులు కఠినంగా వ్యవహరించాలంటూన్న బాధితులు

**వాస్తవం : పెద్దపల్లి ఆర్ సీ**

ఈ నెలలో ప్రారంభంకానున్న శుభకార్యాలు పెళ్లిళ్ల ముహూర్తాలు ప్రారంభం కానున్నాయి.పెళ్ళిళ్ళు,బర్తే ఫంక్షన్స్,సారీ ఫంక్షన్స్,సెలబ్రేషన్ ఏమైనా ముహూర్త సమయనికి వచ్చి ఫంక్షన్లో హడావిడి సృష్టించడం,పరిపాటైపోయింది.అడిగినంత డబ్బు ఇవ్వకుంటే నానా హంగామా సృష్టిస్తూ ఫంక్షన్ నిర్వకున్నీ ఇబ్బందులు గురి చేస్తున్న వైనం ఈ మధ్య పెద్దపల్లి జిల్లా కేంద్రంలో పరిపాటిగా మారిపోయింది.గతంలో పెద్దపల్లి పట్టణంలో హిజ్రాల జాడ ఉండేది కాదు,అప్పుడప్పుడు చుట్టం చూపుగా వచ్చి షాపుల్లో తృణమో,ప్రణమో తీసుకొనిపోయే వారు.కానీ ఇప్పుడు పెద్దపల్లి పట్టణంలోని శాంతినగర్లో గృహాలను అద్దెకు తీసుకొని జిల్లా కేంద్రంలో గుంపులు గుంపులుగా తిరుగుతూ వ్యాపారులను డబ్బు ఇవ్వాలని అంటూ ఇబ్బందులకు గురి చేస్తూనే, పెండ్లిలో ఆడబిడ్డలం అంటూ నానా రభస చేస్తూ పెండ్లి వారిని ఇబ్బందులకు గురిచేస్తూ అడిగిన అన్ని డబ్బులు ఇస్తేనే అక్కడి నుండి వెళ్తున్నారు. వారిలో కొంత మందికి బ్యాండ్ వారి నుంచి ,ఫంక్షన్ హాల్ వాచ్మెన్ నుండి సమాచారం అం దుతూ ఉండటం వల్ల హిజ్రాలకు వచ్చిన డబ్బుల నుండి వారికి కొంత మొత్తం ఇస్తుండడంతో వారు సరైన సమయానికి వేడుకకు వచ్చి డబ్బులు విషయంగా నానరభస సృష్టిస్తున్నారు.ఎక్కడో దూరంగా ఉన్న ఫంక్షన్ హాల్ లోని వేడుకల గురించి హిజ్రాలకు సమాచారం అందుతుందంటే విషయం స్పష్టంగా అర్థమవుతుంది. ఫంక్షన్ హాల్ వాచ్మెన్లకు పోలీసులు,ఫంక్షన్ హాల్ యజమాన్యం హెచ్చరించాలని,వినకపోతే కఠిన చర్యలు తీసుకోవాలని, హిజ్రాల ఆగడాలను అరికట్టడానికి పోలీస్ అధికారులు, ప్రత్యేక చొరవ చూపాలని, కౌన్సిలింగ్ ఇచ్చి ఫంక్షన్ నిర్వాహకుల్ని ఇబ్బంది పెట్టకుండా చర్యలు తీసుకోవాలని,వధూవరుల తల్లిదండ్రులు కోరుతున్నారు.



### చైర్మన్‌గా నూగిళ్ల మల్లయ్య
## వైస్ చైర్మన్‌గా ముస్కాన్ నబ్
### పమాణం చేయించిన ఎన్నికల ప్రత్యేక అధికారి ఆర్డీఓ గంగయ్య





**వాస్తవం : పెద్దపల్లి ఆర్ సీ**

పెద్దపల్లి మున్సిపల్ ఎన్నికలు ఫిబ్రవరి 13న ముగిశాయి.సోమవారం ప్రమాణ స్వీకారానికి కౌన్సిలర్లగా 36 మంది గెలుపొందిన అభ్యర్థులు కాంగ్రెస్ 27,బీఆర్ ఎస్ 1,ఇండిపెండెంట్ 2,బీజేపీ 1,ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ 5పురపాలక సంఘం ఏర్పాటు చేసిన ప్రమాణ స్వీకారం సమావేశంలో పాల్గొన్నారు.మున్సిపల్ ఎన్నికల ప్రత్యేక అధికారి ఆర్డీఓ గంగయ్య కౌన్సిలర్ల తో ప్రమాణ స్వీకారం చేయించారు.అనంతరం పెద్దపల్లి మున్సిపాలిటీ చైర్మెన్ ,వైస్ చైర్మన్ ఎన్నికల్లో బరిలో ఎవరు లేకపోవడంతో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు చైర్మన్‌గా నూగిళ్ళ మల్లయ్య,,వైస్ చైర్మన్‌గా ముస్కాన్ నబ్ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి ఆర్డీఓ గంగయ్య తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్,ఏ ఈ సతీష్,మున్సిపల్ అధికారులు,సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.






# ఇర్విన్ రాజా రామ్ కరణ్ భూములకు వారసులు ఎవరు

## ఎవరు కబ్జా చేస్తే వాళ్లకే రిజిస్ట్రేషన్ 50 ఏళ్లు మేమే భూమిని సాగు చేసాము అంటున్నా గంగిరెద్దులవారు

**వాస్తవం : మాడుగుల**

రంగారెడ్డి జిల్లా మాడ్గుల మండలం పరిధిలోని ఇర్విన్ గ్రామ రెవెన్యూ శివారు సర్వే నెంబర్ 1152 లో 1954 సంవత్సరం నుండి 2016 వరకు రాజారాంకరణ్ పేరు మీద 14:20 ఎకరాల 20 గుంటల వ్యవసాయ భూమి నమోదయి ఉన్నది. 2016 సంవత్సరం తర్వాత రాజా రాంకరణ్ పేరు మీద ఉన్న భూమి క్రమక్రమంగా మేమే రాజారాంకరన్ కు సంబంధించిన వారసులం అంటూ అందుగుల కుటుంబీకులుగా చెప్పుకునే వారు అప్పనంగా 11:20 గుంటల భూమిని అప్పట్ లో అధికారులకు ముడుపులు ముట్టజెప్పి అందుగుల కుటుంబీకుల పేరు మీద నమోదు చేయించుకున్నట్లు పుకార్లు వినిపిస్తున్నాయి. ఈ భూమి మాదే అంటూ అందుగుల కుటుంబీకులు చలామణి అవుతూ ధరణిలోని లొసుగులను ఆసరాగా చేసుకుని ఇర్విన్ గ్రామానికి చెందిన కొంతమందికి గతంలో అక్రమంగా అందుగుల వారసులు పట్టా చేసినట్టు ఆరోపణలు ఉన్నాయి. ఆ విధంగానే క్రమక్రమంగా రాజారాంకరణ్ పేరు మీద ఉన్న భూమిని అందుగుల వారసులు కాజేశారు. ప్రస్తుతం రికార్డు పరంగా సర్వే నెంబర్ 1152/4 లో 2:20 భూమి రాజారామ్ కరణ్ పేరుమీద రికార్డులో నమోదయి ఉన్నది. ఈ భూమి 50 60 సంవత్సరాలుగా గంగిరెద్దులను ఆడించేవారు సాగు చేసుకుని జీవనోపాధి పొందేవారని ఆ భూమికి సమీప గ్రామమైన అజిలాపూర్ గ్రామస్తులు చెప్పారు. ఇది అదునుగా భావించిన హైదరాబాదుకు చెందిన ఓ బడా రియాల్టర్ ఆ భూమిపై కన్నేసి గ్రామానికి చెందిన చోటామోటా రియల్ ఎస్టేట్ వ్యాపారులను అండగా చేసుకొని ఆ భూమిని దౌర్జన్యంగా చదును చేస్తూ ఫెన్సింగ్ ఏర్పాటు చేశారని ప్రస్తుతం ఆ భూమికి సంబంధించిన గంగిరెద్దులను ఆడించే వారు నాగర్ కర్నూల్ జిల్లా బైరాపూర్ గ్రామపంచాయతీలో నివసిస్తున్నారు వారు మేము ఊరు తిరిగి అప్పట్లో పొలం మాకు రాజులు దానం ఇచ్చారని మా పూర్వీకుల సమాధులు ఆ భూమిలో ఉన్నాయని మా భూమిని అధికారులు కాపాడాలని ఆరోపిస్తున్నారు. ఏదేమైనా ఈ భూమిని అప్పనంగా కాజేస్తున్న అందుగుల కుటుంబీకులను వారికి అండగా ఉంటున్న ఓ బడా రియల్ ఎస్టేట్ వ్యాపారి ఉడుముల అవినాష్ రెడ్డి పై చట్టపరమైన చర్య తీసుకొని తగు



న్యాయం చేయాలని గంగిరెద్దులను ఆడించే కుటుంబీకులు రామస్వామి, ఆంజనేయులు, వెంకటయ్య, రాములు, లక్ష్మమ్మ, దుర్గమ్మ, పరమేష్, లక్ష్మయ్య సంబంధిత అధికారులను వేడుకుంటున్నారు. సంబంధిత అధికారులు అక్రమంగా కబ్జా చేసిన ఓ బడా రియల్ ఎస్టేట్ వ్యాపారి అవినాష్ రెడ్డికి అండగా ఉంటారా? ఊరూరు తిరిగి బిక్షం అడుక్కునే పేద గంగిరెద్దుల ఆడించేవారు మాకు న్యాయం చేయాల్సిన అవసరం చుట్టుపక్కల ప్రజల మీద అధికారుల మీద ఉంచుతున్నామని మాకు న్యాయం చేయాలని వేడుకుంటున్నారు

# జిల్లా స్థాయి క్రీడా పోటీలలో రాణించిన విద్యార్థులు

**వాస్తవం : హుస్నాబాద్**

జిల్లా స్థాయి సెకండ్ ఎడిషన్ సీఎం కప్ టోర్నమెంట్ క్రీడా పోటీలు సిద్దిపేట డిగ్రీ కళాశాల మైదానంలో సోమవారం నిర్వహించారు. కాగా అథ్లెటిక్స్, బాడ్మింటన్ క్రీడాంశాలలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (బాలుర) హుస్నాబాద్ విద్యార్థులు జిల్లా స్థాయిలో మెడల్స్ సాధించినట్లు పిడి ఆర్ శ్రీనివాస్ తెలియజేశారు. 8 వ తరగతి చదువుతున్న విద్యార్థి గౌరవేనీ అశ్వంత్ కిడ్స్ జావెలిన్ త్రో లో ద్వితీయ స్థానం సాధించి సిల్వర్ మెడల్, 8 వ తరగతి చదువుతున్న షేక్ బాబా 16 సంవత్సరాల బాలుర విభాగంలో షార్ట్ పూటులో బ్రాంజ్ (కాంస్యం) మెడల్, 10 వ తరగతి చదువుతున్న విద్యార్థి 16 సంవత్సరాల బాలుర విభాగంలో గౌరవేనీ రిశ్వంత్ 80 మీటర్ల హర్డిల్స్ లో బంగారు పతకం, బాడ్మింటన్ సింగిల్స్ మరియు డబుల్స్ లో 10 వ తరగతి చదువుతున్న విద్యార్థి 15 సంవత్సరాల బాలికల విభాగంలో సువర్ణ




శ్రియ బంగారు పతకాలు సాధించారు. మెడల్స్ సాధించి తెలంగాణ రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె. వాసుదేవ రెడ్డి అభినందించారు. రాష్ట్రస్థాయిలో మెడల్స్ సాధించి పాఠశాలకు మరియు జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని తెలియజేశారు. క్రీడాకారులను పాఠశాల ఉపాధ్యాయులు వీరారెడ్డి, సువర్ణ లీల, వెంకటరమణారెడ్డి, రాజేందర్ ,రాజమల్లు ,సుభాష్ ,వెంకట మల్లు మరియు రాజయ్య అభినందించారు.

## హుస్నాబాద్ మున్సిపాలిటీలో కొలువుదీరిన పాలకవర్గం




**వాస్తవం : హుస్నాబాద్**

హుస్నాబాద్ మున్సిపాలిటీలో నూతన పాలకవర్గం కొలువు దీరింది. కాంగ్రెస్‌కు చెందిన 16 మంది సభ్యులు, బీఆర్ఎస్ కు చెందిన 4 గురు వార్డు సభ్యులను ప్రమాణస్వీకారం చేయించారు. చివరి నిమిషం వరకు ఉత్కంఠ భరితంగా జరిగిన పాలకవర్గ ప్రత్యేక సమావేశంలో 14వ వార్డు కాంగ్రెస్ పార్టీ నుండి గెలుపొందిన దండి లక్ష్మిని సభ్యులు చెన్నమనేని అనూష ప్రతిపాదించగా ఆకుల రజిత, కేశవేణి రమేష్, శోభన్ బాబు సభ్యులు బలపరిచారు. దీంతో మున్సిపల్ చైర్ పర్సన్‌గా దండి లక్ష్మి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అలాగే 7వ వార్డు సభ్యులు పేరును పిల్లి తిరుపతి ప్రతిపాదించగా వరప్రసాద్, బొలిశెట్టి రాజు, వైద్యం కిరణ్ ప్రసాద్ లు బలపరచగా మున్సిపల్ వైస్ చైర్ పర్సన్‌గా చిత్తారిపద్మ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. చైర్ పర్సన్, వైస్ చైర్ పర్సన్‌లను ఎన్నికల ప్రత్యేక అధికారి ఆర్డీవో రామ్మూర్తి ప్రమాణం చేయించారు. తాము స్వీకరించిన ఈ బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించి పట్టణ అభివృద్ధికి కృషి చేస్తామని పేర్కొన్నారు.

## మంథని మున్సిపల్ విజయోత్సవ ర్యాలీలో పాల్గొన్న టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ల శ్రీను బాబు

**వాస్తవం : మంథని**

మంథని పట్టణంలో నూతనంగా ఎన్నికైన మున్సిపల్ కౌన్సిలర్ల పాలకవర్గానికి శుభాకాంక్షలు తెలియజేసిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ల శ్రీను బాబు అనంతరం నిర్వహించిన ర్యాలీలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి పాల్గొన్నారు. ర్యాలీలో భాగంగా స్వర్గీయ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ మాజీ స్పీకర్ శ్రీపాద రావు విగ్రహానికి, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి, జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ల శ్రీను బాబు మాట్లాడుతూ మంత్రి శ్రీధర్ బాబు మంథని ప్రాంతాన్ని రాష్ట్రంలోనే అత్యున్నత హంగులతో అభివృద్ధి పథంలో తీసుకెళ్తారని నమ్మకంతో ప్రజలు మంథని మున్సిపల్ పీఠాన్ని కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించడం జరిగిందనీ అన్నారు. ఈ విజయానికి అహర్నిశలు కృషి చేసిన నాయకులకు, ప్రతి





కార్యకర్తకు, మంథని మున్సిపల్ ఓటర్లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకునే విధంగా అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగిస్తామని ఆయన హామీ ఇచ్చారు.



# జోగిపేట మున్సిపల్ చైర్మన్ వైస్ చైర్మన్‌గా కృష్ణారెడ్డి,చిట్టిబాబు

## అట్టహాసంగ ప్రమాణస్వీకారం

వాస్తవం : అందోల్

అందోల్ జోగిపేట మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ లుగా ఎస్ కృష్ణారెడ్డి, ఆకుల చిట్టిబాబు లు ప్రమాణ స్వీకారం చేశారు.గత నాలుగు రోజులు ఎదురు చూస్తున్నా ఉత్కం ఠానికి తెరబడింది.అందరూ ఊహించినట్టుగానే అందో ల్ జోగిపేట మున్సిపల్ 20వ వార్డు కౌన్సిలర్ ఎస్ కృ ష్ణారెడ్డి చైర్మన్గా, 15వ వార్డు కౌన్సిలర్ గా గెలుపొందిన ఆకుల చిట్టిబాబు వైస్ చైర్మన్ గా ప్రమాణ స్వీకారం చే శారు,చైర్మన్ ఇంతకు ముందు ప్రకటించినందున,వైస్ చైర్మన్ కోసం ఎదురుచూడాల్సి వచ్చింది,అందరూ అం దోల్‌కు వైస్ చైర్మన్ వస్తుందని భావించారు.కానీ అంద రూ ఊహలకు బ్రేక్ వేస్తూ మంత్రి దామోదర్ రాజన ర్సింహ ముందు ఇచ్చిన మాట ప్రకారం పార్టీ కోసం అహర్నిశలు కృషి చేస్తూ మంత్రి మాటకు కట్టుబడి ఉన్న 15వ వార్డ్ కౌన్సిలర్ ఆకుల చిట్టిబాబుకు వైస్ చైర్మన్ పదవివరించింది. ఇందుకోసం ముందుగా అధి కారులు కౌన్సిలర్లను మున్సిపల్ సమావేశం మందిరం లో సమావేశపరిచారు, ఇందులో కాంగ్రెస్కు పూర్తి మె జారిటీ ఉండడంతో చైర్మన్ కృష్ణారెడ్డి కోసం ఏడవ వా



ర్డు కౌన్సిలర్ కోట్ల రామకృష్ణ ప్రతిపాదించగా పదవ వార్డ్ కౌన్సిలర్ రేఖా ప్రవీణ్ బలపరచడంతో చైర్మన్ గా కృష్ణారెడ్డి ప్రమాణ స్వీకారం చేశారు, అలాగే వైస్ చైర్మ న్ గా పేరును 16వ వార్డ్ కౌన్సిలర్ పట్లోళ్ల శీను ప్రతి పాదించగా రెండో వార్డ్ కౌన్సిలర్ కోస్కే రాజశేఖర్ బల పరిచారు దీంతో చిట్టిబాబును వైస్ చైర్మన్గా ప్రమాణ స్వీ కారం చేశారు,అంతకుముందు గెలిచిన 20 వాడు కౌ న్సిలర్లను మున్సిపల్ అధికారులు ప్రమాణస్వీకారం చే యించారు,ఈ కార్యక్రమంలో సివిల్ సప్లై అధికారి అం బదాస్ రాజేశ్వర్, మున్సిపల్ కమిషనర్ రవీందర్, కాం గ్రెస్ నాయకులు టిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

### రాజకీయాలకతీతంగా హుస్నాబాద్‌ను అభివృద్ధి చేస్తా

# మంత్రి పొన్నం ప్రభాకర్

## నూతన పాలకవర్గానికి శుభాకాంక్షలు

వాస్తవం : హుస్నాబాద్

హుస్నాబాద్ ప్రజలు అభివృద్ధి కాంక్షించి,విశ్వాసం ఉం చి కాంగ్రెస్ ప్రజా ప్రతినిధులను గెలిపించినందుకు రా ష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కృతజ్ఞతలు తెలిపారు. సోమవారం మున్సిపల్ కార్యాల యంలో జరిగే కార్యక్రమానికి 16 మంది కాంగ్రెస్ కౌ న్సిలర్లతో కలిసి బస్సులో మున్సిపల్ కార్యాలయం వర కు ప్రయాణించారు. అనంతరం మీడియాతో మాట్లాడు తూ...హుస్నాబాద్ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా హుస్నాబాద్ చుట్టు ఉన్న నాలుగు జిల్లా కేంద్రాల మాది రిగా మరింత అభివృద్ధి చేస్తామని పేర్కొన్నారు.రాజకీ యాలకు అతీతంగా హుస్నాబాద్ అభివృద్ధి చేస్తామని దీనికి అన్ని పార్టీలు సహకరించాలన్నారు. హుస్నాబాద్ పట్టణంలో మౌలిక సదుపాయాలు, జీవన స్థితి గతులు మెరుగు పరుస్తామని తెలియజేశారు. ఊరు పెరిగితే ఉపాధి పెరుగుతుంది అన్నట్లుగా విద్య , వైద్యం ,ఉపా ధి అవకాశాలు మెరుగుపర్చడానికి,శానిటేషన్, డ్రింకింగ్ వాటర్,స్ట్రీట్ లైట్స్ మున్సిపల్ యొక్క బాధ్యతలు సక్ర మంగా నిర్వహిస్తామని చెప్పారు.కొత్త పాలకవర్గం చైర్ పర్సన్ దండి లక్ష్మీ, వైస్ చైర్మన్ చిత్తారీ పద్మలు ఎన్నికైన





సందర్భంగా వారికి శుభాకాంక్షలు తెలిపారు. నూతనం గా ఎన్నికైన చైర్ పర్సన్ దండి లక్ష్మి వైస్ చైర్ పర్సన్ చిత్తారి పద్మలు మాట్లాడుతూ... ప్రభుత్వ పథకాలు పార దర్శకంగా ప్రజల్లోకి తీసుకెళ్తామని, ప్రజా సమస్యలు ఏమైనా ఉన్నట్లయితే మంత్రి దృష్టికి తీసుకువెళ్లి పరిష్క రిస్తామన్నారు. నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ పట్టణ అభివృద్ధికి సహకరిస్తామని చెప్పారు.

# సమిష్టి కృషితో టిఆర్ఎస్ ప్రభుత్వం వచ్చే విధంగా ప్రయత్నం

## మున్సిపల్ కౌన్సిలర్ శివ శేఖర్

వాస్తవం : అందోల్

మళ్లీ తెలంగాణ రాష్ట్రంలో టిఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడే విధంగా కృషి చేస్తామని అందోలు జోగిపేటమున్సిపల్ 13వ వ వార్డ్ కౌన్సిలర్ పట్లూరి శివ శేఖర్ అన్నారు. మున్సిపల్ లో ప్రమాణస్వీకారోత్సవ అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఇకనుండి పట్టణంలో ప్రజల పక్షాన ఉంటూ వారి సమస్యలను పరిష్కరిస్తూ రాష్ట్రంలో టిఆర్ఎస్ ప్రభుత్వం వచ్చే విధంగా పోరాడుతామని ఆ యన తెలిపారు. పట్టణంలో సమస్యల పరిష్కారం కోస ం నిరంతరం కృషి చేస్తామని పేర్కొన్నారు. వార్డులో ఎలాంటి సమస్య ఉన్న తమ దృష్టికి తీసుకురావాలని అప్పుడే పార్టీలకు అతీతంగా పరిష్కరిస్తామని తెలిపారు.



ఇప్పటికే ఎన్నో సేవా కార్యక్రమాలు చేపట్టామని భవి ష్యత్తులో కూడా మా వాడు ప్రజలకు ఏ కష్టాలు రాకుం డా చూస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ కౌన్సిలర్లు నాగరత్నం గౌడ్, శోభ నారాయణ గౌడ్, మా జీ అందోల్ ఎంపీపీ రామా గౌడ్ టిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

### బంగారు పతకం కైవసం

# చేసుకున్న రామ్ మోహన్ రావు



వాస్తవం : రాజేంద్రనగర్

మణికొండ బాల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ అధ్యక్షు డు రామ్ మోహన్ రావు బంగారు పతకం తో పాటు సిల్వర్ మెడల్ సాధించారు. మధ్యప్రదేశ్ జబల్పూర్ లో ఈ నెల 12 నుండి 15 వరకు జరిగిన ఇండియా మాస్టర్స్ అథ్లెటిక్స్ 45వ నేషనల్ మీట్‌లో ఆయన పా ల్గొన్నారు. 70 సంవత్సరాల పైచిలుకు వయసు కలిగి న ఆటగాళ్లకు జరిగిన షాట్ పుట్ పోటీలో బంగారు పతకం సాధించారు. అంతేకాకుండా 5 కే నడక పో టీలలో సిల్వర్ మెడల్ ను అందుకున్నారు.రాష్ట్ర, అంత ర్ రాష్ట్రాలలో జరిగిన ఆటల పోటీలలో ఎన్నో పతకా లను మోహన్ రావు సాధించడం ఎంతో సంతోషకర విషయమని మణికొండ బాల్ బ్యాడ్మింటన్ అసోసియే షన్ ముఖ్య సలహాదారుడు అందె లక్ష్మణరావు, కోషా ధ్యక్షుడు హరినాథ్ రెడ్డి అన్నారు.

### పండ్లు పంపిణీ చేసిన సోషల్ వర్కర్

# టి.సంతోష్,వారి కుటుంబ సభ్యులు



వాస్తవం : జూబ్లీహిల్స్

ప్రతి సంవత్సరం మహాశివరాత్రి రోజు ఆనవాయితీగా పండ్లు పంపిణీ చేసే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు సోషల్ వర్కర్ తంగళ్లపల్లి సంతోష్. ఆనవాయితీలో భాగంగా జూబ్లీహిల్స్ నియోజకవర్గం డివిజన్ పరిధి లోని శ్రీకృష్ణ నగర్ లో ఉన్న శ్రీశ్రీశ్రీ ప్రసన్నాంజనేయ స్వామి శ్రీ శ్రీ శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి ఆల య ప్రాంగణంలో ఆదివారం మహాశివరాత్రి పర్వదిన సందర్భంగా ఉపవాసం విడిచిన భక్తులకు సాయం త్రం పండ్లు పంపిణీ చేశారు టి.సంతోష్,వారి కుటుం బ సభ్యులు.ఈ సందర్భంగా టి.సంతోష్ మాట్లాడుతూ అమ్మ( టీ.సరిత),నాన్న( టీ.వెంకటేష్) సలహాతో వారి సమక్షంలో ఈ పండ్ల పంపిణీ కార్యక్రమం చేశామని అన్నారు. పండ్లు తీసుకోవడానికి అధిక సంఖ్యలో భకు లు తోపులాట చేసుకోవటం జూబ్లీహిల్స్ నియోజకవ ర్గ వాస్తవం రిపోర్టర్ కి కనిపించింది.

### చల్మనాయ గుట్ట జాతరలో

# ఎల్లమ్మ బోనాల ఊరేగింపు

వాస్తవం : మనోహరాబాద్



మనోహరాబాద్ మండలం లోని చెట్ల గౌరారం గ్రామం లో మహాశివరాత్రి నీపురస్క రించుకొని చల్మనాయస్వా మి జాతర అంగరంగ వైభ వంగా జరుగుతున్నట్లు స ర్పంచ్ దివ్య శ్రీహరి గౌడ్ తెలిపారు.మొదటి రోజు ఆ దివారం ఉపవాస దీక్షలు, అభిషేకాలు నిర్వహించగా,రెండవ రోజు చల్మనాయ గుట్ట పై జరిగే జాతర సందర్భంగా సోమవారంరుద్రా భిషేకం,పాలాభిషేకం,అన్నదాన కార్యక్రమం నిర్వహిం చారు.అనంతరం రేణుక ఎల్లమ్మకు బోనాల ఊరేగిం పు,శివసత్తుల,పోతరాజుల విన్యాసాల మధ్య ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గ్రామస్తులు,నాయ కులు,ప్రజా ప్రతినిధులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.